నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | గురువారం | 07- 08- 2025 | సంపుటి : 1 | సంచిక : 66 | పేజీలు : 8 | వెల : 4/-


కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ
4 లో..

రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.
మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.
9100900918
9100900931

# ఆమోదిస్తారా? గద్దె దించాలా?

## బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

- తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?
- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో ఉద్వేగ పూరిత ప్రసంగం
- బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలువంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలపకపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్రం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 2వ పేజీలో..



## పార్లమెంట్‌లో చర్చ జరగాలి
3 లో..

- మోడీని గద్దె దించితేనే బిసి బిల్లు సాధ్యం
- మీడియాతో సిఎం రేవంత్

## బిల్లును వెంటనే ఆమోదించాలి

మహాధర్నాలో డిప్యూటి సిఎం భట్టి డిమాండ్


2 లో..



## బిల్లును తొక్కిపెట్టిన మోడీ ప్రభుత్వం
3 లో..

# భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

- అదనంగా మరో 25శాతం సుంకాల విధింపు
- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడు సంతకం

2 లో..






## మా ప్రజల బాగోగులే మాకు ముఖ్యం

- జాతీయ ప్రయోజనాల విషయంలో రాజీపడేది లేదు
- భారత విదేశాంగశాఖ ప్రతినిధి స్పష్టీకరణ

3 లో..

# గాంధీ కుటుంబాన్ని పొగడడానికే బిసి ధర్నా

- సోనియా, రాహుల్ జపంలో తరించిన రేవంత్
- జంతర్‌మంతర్ ధర్నాపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** జంతర్‌మంతర్‌లో కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎదురవుతున్న ఒత్తిడిని తట్టుకునేందుకు.. గాంధీ కుటుంబం అనుగ్రహం పొందాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ సభ పెట్టుకున్నారని ఆరోపించారు. ఢిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న బీసీ ధర్నాపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి 31 నిమిషాల ప్రసంగంలో.. 50 శాతం కంటే ఎక్కువ సమయం రాహుల్, సోనియా జపం చేయడానికే సరిపోయిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారు.. దాన్ని పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్‌దే అని ఆయన ఉద్ఘాటించారు. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పని చేయాలని హితవు


మిగతా 2వ పేజీలో..



## గెటవుట్.. ఇక్కడి నుంచి వెళ్లిపోండి

- అక్రమ నిర్మాణాలు మా పర్సనల్
- అవసరం అనుకుంటే పెనాల్టీ వసూలు చేస్తాం..
- అడగడానికి మీరెవరు?
- మీడియా ప్రతినిధిపై మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ ఫైర్

3 లో..



## మొత్తం 17 మంది
4 లో..

- సృష్టి ఫెర్టిలిటీ కేసులో అరెస్టుల సంఖ్య
- గోపాలపురం పీఎస్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు
- నిందితుల్లో అంతా డాక్టర్లు, వారి ఏజెంట్లు
- ప్రధాన నిందితురాలి బ్యాంకు అకౌంట్లు ఫ్రీజ్



## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్
3 లో..

- రాహుల్, ఖర్గేలు డుమ్మా కొట్టడమే నిదర్శనం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

# ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** బీసీల రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని విమర్శలు చేశారు. బుధవారం తెలంగాణజాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలా మంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి

మిగతా 2వ పేజీలో..

# బీసీలపై కాంగ్రెస్‌ది దొంగ ప్రేమ



50ఏళ్ల పాలనలో బీసీలకు ఎనలేని నష్టం : బండిసంజయ్

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా బీసీలను పట్టించుకున్న దాఖలాలు ఉన్నాయా? సీఎంను చేసిన లెక్కలు ఉన్నాయా ఉంటే చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ ధర్నా చేస్తోందని ఆరోపణలు చేశారు. ఇది కామారెడ్డి డిక్లరేషన్ కానే కాదని.. ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనేనని విమర్శలు చేశారు. బీసీలకు 5శాతం పెంచి.. ముస్లింలకు అదనంగా పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్ర చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఢిల్లీ వేదికగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీ ముసుగులో ముస్లింలకు వంద శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర జరుగుతోందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని

మిగతా 3వ పేజీలో..

# పథకాల అమలులో ఫొటోలకు గ్రీన్‌సిగ్నల్

- ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఎవరి ఫొటోలైనా పెట్టొచ్చు
- తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు కీలకతీర్పు


2 లో..

సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడు ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది.

# ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

- ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశం
- 9వ తేదీలోగా ఇవ్వాలని గడువు


3 లో..

బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని తొలగించినట్టు ప్రకటించింది.




# ఫామ్‌హౌజ్‌లో అమ్ముడుపోలే

- పార్టీ ఆదేశాల మేరకు పనిచేశా
- ప్రజలను మరిచి విన్యాసాలు చేస్తున్న పార్టీలు
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు



**నాగర్ కర్నూలు- నేటి ప్రభాత సూర్య :** గతంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఏం ఆదేశిస్తే అదే తాను చేశానని బీఆర్ఎస్‌ను వీడిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆ పార్టీపై సంచలన వ్యాఖలు చేశారు. పేదరిక నిర్మూలన.. ప్రజల పక్షమే తన పంతమని పేర్కొన్నారు. తనకు బీజేపీ, కాంగ్రెస్‌పార్టీల అది నాయకత్వం నుంచి పిలుపు వచ్చిందన్నారు. కానీ తన వాయిస్ ప్రజల పక్షాన బతికి ఉండాలంటే.. స్వేచ్ఛ ఉన్న పార్టీ తనకు కావాలని పేర్కొన్నారు. తొందరలో తన దారి ఏమిటో నిర్ణయిస్తానని

మిగతా 2వ పేజీలో..

# బిసి బిల్లును వెంటనే ఆమోదించాలి

**మహాధర్నాలో డిప్యూటి సిఎం భట్టి డిమాండ్**



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య:** బీసీ బిల్లుకు రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలపాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరిగితే.. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలుస్తుందని తెలిపారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అమలుపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. బిల్లు ఆమోదం కోసం నినాదాలు చేస్తూ.. జంతర్ మంతర్ వద్ద బైఠాయించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేయగలరా.. అని ప్రశ్నించిన ప్రతిపక్షాలకు కులగణన చేసి చూపెట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఆదేశాలతో సైంటిఫిక్‌గా సర్వే చేసినట్లు చెప్పుకొచ్చారు. బిల్లు అమలు అయితే.. 42 శాతం విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ఆమోదం తెలుపాల్సిందే అని డిమాండ్ చేశారు. ఈ బిల్లుతో ఓబీసీల కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నట్లు భట్టి చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కల్పనలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని భట్టి మండిపడ్డారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు జరగకుండా.. బీజేపీ నాయకులు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ముస్లింల పేరుతో బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని భట్టి విమర్శించారు.

# సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలకతీర్పు

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడు డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వులో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేధాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ.10లక్షల జరిమానా విధించింది.

# మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

**హైదరాబాద్ :** తమ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లాల నుంచి భారీగా తరలివచ్చి, డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులపై పోలీసులు ఉక్కుపాదం మోపడంపై మండిపడ్డారు. మహిళా కార్మికులందరినీ బలవంతంగా పోలీసు వ్యాన్లలో ఎక్కించి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడమే కాకుండా తమను అరెస్టు చేయడంపై మహిళా కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం..? ఇదేనా ప్రజా పాలన? అని వారు ప్రశ్నించారు. బడి పిల్లలకు భోజనం పెట్టే వ్యవస్థను కూడా సరిగ్గా నడపలేని ఈ చేతగాని రేవంత్ సర్కార్ తీరుపై కార్మికులు మండిపడ్డారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఆర్టీఏ

**జగిత్యాల - నేటి ప్రభాత సూర్య :**

తమ విధులను సక్రమంగా నిర్వర్తించటానికి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా వల పన్ని ఓ అధికారిని పట్టుకున్నారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్న ఓ జిల్లా అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీక చిక్కారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఘటన వివరాలు.. జిల్లా రవాణాశాఖాధికారి భద్రునాయక్ ఈనెల 31న రిటైర్‌మెంట్ కాబోతున్నారు. అయితే పట్టుకున్న జేసీబీని విడిచిపెట్టేందుకు శశిధర్ అనే వ్యక్తి అధికారిని ఆశ్రయించాడు. ఇద్దరి మధ్య చివరకు రూ. 22 వేలు లంచంగా తీసుకునేందుకు డీటీవో అంగీకారం చేసుకున్నాడు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. డీటీవో వద్ద లభించిన రూ.22 వేలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

# భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

- అదనంగా మరో 25శాతం సుంకాల విధింపు
- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడి సంతకం

**నేటి ప్రభాత సూర్య డెస్క్:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా అన్నంత పనీ చేశారు. రష్యా నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా చమురు కొనుగోళ్లు జరుపుతున్నందునే ఈ టారిఫ్ విధిస్తున్నట్లు- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7



నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఒకవేళ ఈ సుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదైనా సుంకాలు వడ్డించాలని ప్రయత్నిస్తే ఈ టారిఫ్‌లను అధ్యక్షుడు సవరించొచ్చని వైట్‌హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడంలో ఒక్కో దేశాన్ని తన దారికి తెచ్చుకునే ఎత్తుగడలో భాగంగా ట్రంప్ ఇప్పటికే పలు దేశాలపై సుంకాలు విధించారు. తాజాగా రష్యా చమురును కొనుగోళ్లను నిలిపివేయలేదన్న కారణంతో భారత్‌పై ఏకంగా 50 శాతం టారిఫ్ మోపారు. దీంతో చైనా తర్వాత ఆసియాలో అత్యధిక టారిఫ్‌లు ఎదుర్కొంటు-న్న దేశంగా భారత్ నిలిచింది. ప్రస్తుతం చైనా ఉత్పత్తులపై 51 శాతం సుంకం అమెరికా విధిస్తోంది. మలేసియాపై 25 శాతం, శ్రీలంకపై 30, వియత్నాంపై 20 శాతం, ఇండోనేసియాపై 19 శాతం చొప్పున ట్రంప్ టారిఫ్ విధించారు. వాణిజ్య ఒప్పందంలో భాగంగా జపాన్‌పై 15 శాతం టారిఫ్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు- ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు.

# ఆమోదిస్తారా? గద్దె దించాలా?

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని.. జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల



బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోదీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక ఢిల్లీలోనే తేల్చుకుందామని 'చలో దిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. ఢిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా? మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది? తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా? ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా? పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు.. ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు- ఇటు- గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు. వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ కుటుంబాన్ని పొగడడానికే బిసి ధర్నా


మొదటిపేజీ తరువాయి..

పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అది చేయలేక.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తామంటే చూస్తు ఊరుకోమని కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. చట్టపరమైన, న్యాయపరమైన ప్రణాళిక లేకుండా.. కామారెడ్డి డిక్లరేషన్‌ను రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు. 18 నెలలు గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాల అమలు ఊసెత్తడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. అది ఆకాశం మీద ఉమ్మేయడమే అని కిషన్ రెడ్డి విర్శించారు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు- చేయాలి కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. రజకులు, గౌడ్లు.. ఇలా ఏ ఒక్క బీసీ వర్గాన్ని వదలకుండా అందరినీ కాంగ్రెస్ నిట్టనిలువునా మోసం చేసిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే.. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బయటపడుతుందని నిర్వహించడం లేదన్నారు. రిజర్వేషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారు తప్ప.. సీఎం రేవంత్‌కు బీసీలకు సాధికారత కల్పించే విషయంలో చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. తెలంగాణలో ధర్నా చేస్తే.. ఎవరూ పట్టించుకోరని.. ఢిల్లీకి వచ్చి పగటివేషాలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరు అధికారంలో ఉన్నా.. మజ్లిస్ పార్టీ చెప్పినట్లు- పనిచేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారికంగా 10శాతం ముస్లింలను బీసీల్లో చేర్చి 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తే.. బీసీలకు రాజ్యాధికారం కష్టమేననేది తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్లను బీజేపీ అంగీకరించదని తేల్చి చెప్పారు. దేశంలో మోదీ నేతృత్వంలో ప్రజలకు సుస్థిరమైన పాలన అందుతోదని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# ఫామ్‌హౌజ్‌లో అమ్ముడుపోలే

మొదటిపేజీ తరువాయి..

స్పష్టం చేశా రు. బుధవారం నాగర్‌కర్నూలులో గువ్వల బాలరాజు విలేకర్లతో మాట్లాడుతూ.. అస మర్థ నాయకత్వం కుట్రలు చేసి తనను ఓడించిందంటూ బీఆర్ఎస్‌పై మండి పడ్డారు. అన్యాయాన్ని ఎదిరించే పాత్రను ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ పోషించడం లేదన్ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలకు కష్టకాలంలో పార్టీ అధినాయకత్వం అండగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఏమి ఆశిస్తున్నారో అది చేయకుండా.. అధికార, ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్ధం చేసుకుంటున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జీబీఆర్ రూ. 100 కోట్లకు అమ్ముడు పోలేదని స్పష్టం చేశారు. గువ్వల బాలరాజు అంటేనే ఒక సెన్సేషన్.. జీబీఆర్ ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడకూడదంటే ఒప్పుకోడంటూ తన అభిప్రాయాన్ని ఈ సందర్భంగా కుండ బద్దలు కొట్టారు. తనతో కలిసి రవాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. భారత రాష్ట్ర సమితికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆగస్ట్ 4వ తేదీ అంటే సోమవారం రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి రెండు సార్లు ఎమ్మె



ల్యేగా బాలరాజు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు. బిఆర్ఎస్‌కి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోమవారం రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. ఆ లేఖలో ఆయన కీలక విషయాలను ప్రస్తావించారు. పార్టీకి కు రాజీనామా నిర్ణయం అంత ఈజీగా తీసుకున్నది కాదన్నారు. ఎంతో ఆలోచించి.. ఎన్నో విషయాలను పరిగణలోకి తీసుకుని అనంతరం బాధతో పార్టీని వీడుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే గత రెండు దశాబ్దాలుగా కేసీఆర్ నాయకత్వంలో పని చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఆ సమయంలో తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. కేసీఆర్ వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని స్పష్టం చేశారు. కష్ట సమయంలో పార్టీని వీడడం బాధగా ఉన్నా.. భవిష్యత్తు కోసం తప్పడం లేదంటూ ఆ లేఖలో గువ్వల బాలరాజు వివరించారు. మరోవైపు.. గువ్వల బాలరాజు ఆడియో అంటూ ఒక కథనం మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అదీకాక మరికొద్ది రోజుల్లో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకోనున్నారన ప్రచారం సాగుతోంది. ఆయనతో పార్టీ బీఆర్ఎస్ పార్టీని వీడిన మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు సైతం గువ్వల బాలరాజు బాటలోనే నడవనున్నారనే ఒక చర్చ సైతం సాగుతోంది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా బాలరాజు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు.

## ప్రజలను మభ్యపెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

మొదటిపేజీ తరువాయి..

కార్యచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయశంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయ శంకర్ సార్ అనేకసార్లు చెప్పారని గుర్తు చేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు.

## ప్రధాని చైనా పర్యటన ఖరారు

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. చైనా పర్యటన అనంతరం మోదీ జపాన్ వెళ్లనున్నారు. 2019 గల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటకు వెళుతుండటం ఇదే తొలిసారి.

# గెటవుట్.. ఇక్కడి నుంచి వెళ్లిపోండి!



- అక్రమ నిర్మాణాలు మా పర్సనల్
- అవసరం అనుకుంటే పెనాల్టీతో టాక్స్ వసూలు చేస్తాం..
- మమ్మల్ని అడగడానికి మీరెవరు?
- మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ ఫైర్

ఆదిభట్ల మున్సిపాలిటీలోని అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణను 'నేటి ప్రభాత సూర్య' ప్రతినిధి వివరణ అడగగా సమాధానం మీకు చెప్పవలసిన అవసరం నాకు లేదు. అక్రమ నిర్మాణాలు మా పర్సనల్.. అవసరమనుకుంటే పెనాల్టీతో టాక్స్ వసూలు చేస్తాం. మీరు ఎవరు అడగడానికి... అంటూ మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ చిందులు తొక్కారు.



**ఆదిభట్ల - నేటి ప్రభాత సూర్య :** ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని మంగల్ పల్లి చౌరస్తాలో ఎలాంటి సెట్ బ్యాక్ నిబంధనలు పాటించకుండా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారని 'నేటి ప్రభాత సూర్య' దినపత్రికలో ఆధారాలతో సహా వరుస కథనాలు ప్రచురితదమయ్యాయి. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం ఆ అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పైగా మేమేం చేయలేమంటూ చేతులెత్తేస్తున్నారు.

### అక్రమాలపై పర్యవేక్షణ కరువు

ఆదిబట్ల మున్సిపల్ పరిధిలో అనేక వార్డులలో చేపట్టిన అనుమతి లేని నిర్మాణాలపై పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాల్సిన టీపీవో అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నయని ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నా కూడా కమిషనర్ చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా జిల్లా కలెక్టరు స్పందించి ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమ కట్టడాల పై చర్యలు తీసుకోవాలంటున్నారు.

## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

- రాహుల్, ఖర్గేలు డుమ్మా కొట్టడమే నిదర్శనం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్‌రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీవెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గేతో పాటు, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మేం గుజరాత్‌లో అడగలేదు, ఉత్తర్ ప్రదేశ్‌లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు. మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు' అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావుప్రస్తావించారు. ఇదిలా వుంటే సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్ రావు ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పుకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, ప్రజాక్షేత్రంలో వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తెలిపారు.

## ట్రంప్ తీరుపై మండిపడ్డ భారత్

- జాతీయ ప్రయోజనాల విషయంలో రాజీపడేది లేదు
- మా ప్రజల బాగోగులే మాకు ముఖ్యం
- విదేశాంగశాఖ ప్రతినిధి స్పష్టీకరణ




**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** భారత్ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. దీన్ని దురదృష్టకరమైన చర్యగా పేర్కొంది. అదనపు సుంకాల విధింపును అన్యాయం, అసమంజసమైనవిగా భారత విదేశాంగశాఖ తన ప్రకటనలో పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులను అమెరికా లక్ష్యంగా చేసుకుంది. ఈ వ్యవహారంపై మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. మార్కెట్ అంశాలపై ఆధారపడే మా దిగుమతులు ఉన్నాయి. 140 కోట్లమంది దేశ ప్రజల ఇంధన భద్రతను నిర్ధార్ధరించడం మా బాధ్యత. ఇతర అనేక దేశాలు తమ సొంత ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. భారత్‌పై అదనపు సుంకాలను విధించాలని అమెరికా నిర్ణయించడం దురదృష్టకరం. ఈ చర్యలు అన్యాయం, అసమంజసమైనవని పునరుద్ఘాటిస్తున్నాం. మా జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా చర్యలు తీసుకున్నారు. ఇదిలావుంటే తాజా పరిణామంపై కాంగ్రెస్ స్పందించింది. నరేంద్ర మోదీ మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మొత్తంగా 50 శాతం సుంకం విధించారని తెలిపింది. ట్రంప్ నిరంతరం మన దేశంపై చర్యలు తీసుకుంటున్నా.. ప్రధాని మోదీ మాత్రం కనీసం ఆయన పేరును కూడా ప్రస్తావించడం లేదంటూ విమర్శించింది. ఇప్పటికైనా ప్రధాని మోదీ ధైర్యం చూపించాలని, ట్రంప్ చర్యలకు తగిన సమాధానం ఇవ్వాలని కోరుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.

## పార్లమెంట్‌లో చర్చ జరగాలి

**మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే మోదీని గద్దె దించుతామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రాహుల్‌ను ప్రధానిని చేసి బిల్లు ఆమోదింపచేసుకుంటామని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలన్నారు. కేంద్రం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు బీసీ బిల్లు తెచ్చామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతామన్నారు.

## కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మాడల్

- 42శాతం రిజర్వేషన్లలో వారికి అండగా నిలబడ్డాం
- బిసి కోటా బిల్లును తొక్కిపెట్టిన మోడీ ప్రభుత్వం
- ఢిల్లీ మహాధర్నాలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదించామని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. కులగణన చేసి దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి పంపిన బీసీ కోటా బిల్లులను ప్రధాని మోడీ నాలుగు నెలలుగా తొక్కిపెట్టారని విమర్శించారు. బీసీ కోటా బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని ప్రధాని మోడీ భయమని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో టీ-పీసీసీ చేపట్టిన బీసీ మహాధర్నా చూసైనా కేంద్రంలోని మోడీ సర్కార్ కు కనువిప్పు కలగాలని.. మోడీ తల్చుకుంటే సాయంత్రానికే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ కోటా బిల్లు తేవటం చారిత్రాత్మకమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్న మొనగాడు సీఎం రేవంత్ రెడ్డి అని.. ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. బీసీ కోటా బిల్లుతో మోడీ పరేషాన్లో ఉన్నారని అన్నారు. ఇన్నాళ్లు బీసీలకు రిజర్వేషన్లు అడిగితే ఏ లెక్కన అడుగుతున్నారని అన్నారు. ఇప్పుడు కులగణన చేసి ఆ లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని అడుగుతున్నామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో కులగణన చేసి అసెంబ్లీలో ఆమోదించామని.. ఇప్పుడు దేశంలోని బీసీలంతా తెలంగాణ వైపు.. రేవంత్ వైపు చూస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ఎక్కడ మాట్లాడినా.. తెలంగాణ వైపు చూడండి.. రేవంత్ వైపు చూడండి అని చెప్తున్నారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ కోటా బిల్లులను నాలుగు మాసాలుగా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందని ఫైర్ అయ్యారు. మోడీకి బీసీల బాధ తెలియాలనే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎప్పుడైనా పనిచేసి గెలిచారా? ఎప్పుడూ రాముడు, హనుమంతుడు పేరు చెప్పి గెలవాలని చూస్తారని విమర్శించారు. మేము కూడా దేవుళ్లను పూజిస్తాం కానీ దేవుని పేరుతో రాజకీయం చేయం ఓట్లు అడగమన్నారు. బీజేపీ ముస్లింల పేరు చెప్పి బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని చూస్తోంది. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేకనే ఇలాంటి సొల్లు కబుర్లు చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ బీసీ అని ఓట్లేయించుకున్న బండి సంజయ్.. కిషన్ రెడ్డి మాట వింటున్నాడని విమర్శించారు. బీసీలకు మద్దతుగా రెడ్డిలు, బ్రాహ్మణులు, ఎస్సీలు.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చారు. కానీ తెలంగాణ బీజేపీ బీసీ నేతలకు ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీశారు. ఢిల్లీలో కాంగ్రెస్ మహాధర్నా చూసైనా కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు మా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## అందాల పోటీలు పెట్టడం కాదు స్త్రీలను గౌరవించండి : మెతుకు



**హైదరాబాద్ నేటి ప్రభాత సూర్య :** అందాల పోటీలు పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదు.. ముందు స్త్రీలు, మహిళా ప్రతినిధులను గౌరవించడం నేర్చుకోండి అని కాంగ్రెస్ నేతలను మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బాలాపూర్‌లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశపూర్వకంగా అవమానించడం విచారకరం అని ఆయన పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి.. ప్రోటోకాల్ పాటించకుండా ఓడిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని వేదిక మీద కూర్చోబెట్టి, తనకు చోటు లేకపోవడంతో అధికారిక కార్యక్రమంలో ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించినందుకు గాను స్థానిక ఎమ్మెల్యే, అందులోనూ మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా కాంగ్రెస్ కార్యకర్తలు సబితా ఇంద్రారెడ్డి మీదకు దూసుకురావడం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు దక్కుతున్న గౌరవానికి నిదర్శనం అని మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. ఒక ఆడబిడ్డకు ఇంత అవమానం జరుగుతుంటే చూసి చూడనట్టు వ్యవహరించిన బాధ్యతరహిత మంత్రి శ్రీధర్ బాబు అని ఆనంద్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే అని చూడకుండా గతంలో కూడా నిండు సభలో కించపరిచారు. రాజ్యాంగపరమైన నియమాలకు అనుగుణంగా, సబితా ఇంద్రారెడ్డికి పూర్తి భద్రత కల్పించాల్సిన పోలీసులు కాంగ్రెస్ నాయకులకు భయపడి రక్షణ కల్పించలేకపోయారు. ప్రభుత్వం తరపున జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సైతం గాంధీ భవన్‌లో జరిగే రాజకీయ కార్యక్రమంలాగా కాంగ్రెస్ పార్టీ మార్చేసిందని ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం నాడు మాట్లాడుతూ.. అవకాశం వస్తే ఆడవారు ఏ రంగంలోనైనా రాణిస్తారని, రాజకీయాల్లోకి మహిళలు కూడా రావాలని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ముందు మీరు మహిళలను గౌరవించండి. రాష్ట్రంలో అసెంబ్లీ సాక్షిగా, టీవీ చర్చా కార్యక్రమాల్లో, మీడియా సమావేశాల్లో మహిళల హుందాతనానికి భంగం కలిగించేలా మీరు వ్యాఖ్యానిస్తుంటే, మీ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు మిమ్మల్ని అనుసరిస్తూ.. మహిళలను ప్రత్యక్షంగా వేదికలపైన సైతం కించపరుస్తూ శునకానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## బీసీలపై కాంగ్రెస్‌ది దొంగ ప్రేమ

మొదటిపేజీ తరువాయి..

క్లారిటీ ఇచ్చారు. బీసీలకు ఏ పార్టీ ఏం చేసిందో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు బండి సంజయ్. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నడైనా బీసీని ప్రధాని చేశారా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని నిలదీశారు. తెలంగాణ కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో ఎంతమంది బీసీలకు ఇచ్చారో చర్చిద్దామా? అని సవాల్ విసిరారు. లోక్ సభ సభ్యుల్లో ఎంతమంది బీసీలకు సీట్లిచ్చారో సమాధానమివ్వగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీనా బీసీల గురించి తమకు నీతులు చెప్పేది? అని నిలదీశారు. బీసీని ప్రధాని చేసిన ఘనత బీజేపీదేనని ఉద్ఘాటించారు బండి సంజయ్. కామారెడ్డి డిక్లరే షన్‌పై కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శించారు.

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

- ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశం
- 9వ తేదీలోగా ఇవ్వాలని గడువు



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును ఆశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్జీఓ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# సంపాదకీయం

## ట్రంప్ ధోరణులకు సవాల్ విసరాలి!

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ దానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు.

అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి.

ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శతృత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే- అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమి టన్నది విశ్లేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది.

ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా - అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే- మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి.

ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతు న్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి.నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉండదు. ట్రంప్ తలనొప్పీ ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.

# మాతృత్వపు ఆశలకు పిండం!



### అమ్మతనాన్ని అమ్ముకున్న నమ్రత
### ఫర్టిలిటీ సెంటర్లపై నమ్మకం కోల్పోయేలా చేసిన సృష్టి

## మొత్తం 17 మంది

- సృష్టి ఫెర్టిలిటీ కేసులో అరెస్టుల సంఖ్య
- గోపాలపురం పీఎస్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు

**హైదరాబాద్ :** గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం మరికొన్ని ఖాతాలను కూడా గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటివరకు దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా 70కి పైగా భార్యాభర్తలు చికిత్స కోసం వచ్చి, సరోగసి పేరుతో మోసపోయారని పోలీసులు వెల్లడించారు. నిందితుల జాబితా ఇంకా పెరిగే అవకాశం ఉంది.

**హైదరాబాద్ - నేటి ప్రభాత సూర్య :** అమ్మతనాన్ని కూడా అమ్ముకోవడమెలాగో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చూపించారు. ఇందులో బయటపడ్డ నిజాలు ఇప్పుడు విపరీత ధోరణలును బయటపెట్టాయి. ఇలాంటి సెంటర్లు ఎన్ని ఉన్నాయో వాటి కార్యకలాపాలపైనా దృష్టి సారించాలి. సరోగసీ పేరుతో ఇతరల పిల్లలను అప్పగించి లక్షల్లో దండుకోవడమనే వ్యాపారంలో నమ్రత బాగా ఆర్జించారు.

కొన్నేళ్ల క్రితమే మోసాలు బయటపడి నమ్రత లైసెన్స్ రద్దు కావడంతో ఆమె ఇతర వైద్యులను బినామీగా పెట్టుకుని వారి పేరిట లైసెన్స్ తీసుకుని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, కర్ణాటక, ఒడిసా, కోల్‌కతా తదితర ప్రాంతాల్లో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ శాఖలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఎంతోమంది దంపతులను సరోగసీకి ఒప్పించిన డాక్టర్ నమ్రత.. ఒక్కో జంట నుంచి రూ.30 నుంచి రూ.50 లక్షల వరకు దోచుకున్నట్లు పోలీసులు గుర్తించారని తెలిసింది. అనేక కోణాల్లో విచారించిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయిస్తుండగా ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నమ్రత ముఠాలో కీలక పాత్ర పోషించి కల్యాణి, సంతోషిలను పోలీసులు విచారిస్తున్నారు.

ఈ క్రమంలో పోలీసుల విచారణలో సికింద్రాబాద్ సృష్టి ఫర్టిలిటీ సెంటర్ ఆక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో ప్రధాన నిందితురాలు, ఆ కేంద్రం నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఆమెను ఐదు రోజులు కస్టడీకి తీసుకుని విచారించిన గోపాలపురం పోలీసులు... సృష్టిలో మోసాలపై కీలక విషయాలు రాబట్టినట్లు తెలిసింది. మంగళవారం పోలీసు కస్టడీ ముగియడంతో ఆమెను మేజిస్ట్రేట్ ఎదుట హాజరపరిచి, తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు, సోమవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న బినామీ డాక్టర్ విద్యుల్లతను పోలీసులు విచారించి సృష్టిలో మోసాలపై కీలక ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఇటీవల నమ్రత రాజస్థాన్‌కు చెందిన గోపాల్ సింగ్ దంపతులను సరగసీ పేరిట నమ్మించి మోసగించిన విషయం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే.

ఒడిసా దంపతులకు పుట్టిన బిడ్డను రూ.90 వేలకు కొన్న నమ్రత.. ఆ బిడ్డను రాజస్థాన్ దంపతులకు రూ.35 లక్షలకు విక్రయించింది. సరగసీ పేరుతో శిశు విక్రయాలకు పాల్పడుతున్న నమ్రతకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌కు చెందిన చైల్డ్ ట్రాఫికింగ్ ముఠాలతో సంబంధాలు ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని తెలిసింది. ఆ ముఠాలకు బట్టి రూ.లక్ష నుంచి 5 లక్షల వరకు చెల్లించి చిన్నారులను కొంటున్నట్లు గుర్తించారు. ఆ పిల్లల్నే సరగసీ ద్వారా పుట్టినట్లు నమ్మించి పిల్లలు లేని దంపతుల నుంచి రూ.30 నుంచి 50 లక్షలు తీసుకుంటున్నట్లు తేలింది. ఈ దందాలో హర్ష, పవన్, నందిని అనే వ్యక్తులు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. ఈ ఒక్క కేసు ఆధారంగా మిగతా ఫర్టిలిటీ సెంటర్ల తీరును పరిశీలించాలి. వాటి కార్యకలాపాలపై దృష్టి సారించాలి.

## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ



**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్-3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హెూంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.



## రాహుల్ గాంధీకి ఊరట

**హైదరాబాద్ :** కేంద్రం హెూం మంత్రి అమిత్‌షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారనే కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు జార్ఖండ్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాహుల్ గాంధీ స్వయంగా చాయిబాసా కోర్టు ముందు బుధవారం ౦ హాజరయ్యారు. దీనికి ముందు, రాహుల్ గాంధీ కోర్టుకు హాజరవుతున్న నేపథ్యంలో కోర్టు చుట్టూ భద్రతను పెంచారు. శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని స్థానిక యంత్రాంగం భద్రతా ఏర్పాట్లు చేసింది. రాంచీ నుంచి చాయిబాసాకు రాహుల్ హెలికాప్టర్‌లో వచ్చారు. ఇందుకోసం టాటా కాలేజీ గ్రౌండ్స్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబుసోరెన్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు రాహుల్ మంగళవారంనాడు రాష్ట్రానికి వచ్చారు. రాహుల్ గాంధీ 2018లో జరిగిన ఒక ర్యాలీలో అమిత్ షా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి పరువునష్టం కేసు వేశారు. జూన్ 26న ప్రత్యేక కోర్టు ముందు రాహుల్ హాజరు కావాల్సి ఉండగా ఆయన తరఫు న్యాయవాది తన క్లయింట్ ఆరోజు హాజరుకాలేరని, ఆగస్టు 6వ తేదీని హాజరయ్యేందుకు వీలు కల్పించాలని కోర్టును కోరారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన




### తెలంగాణ సిఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** అల్లు అర్జున్ పుష్ప-2' సినిమా విడుదల సందర్భంగా హీరో అల్లు అర్జున్ అతిథిగా వచ్చారు. దీంతో తమ అభిమాన హీరోను చూస్తేందుకు వేల సంఖ్యలో ఫ్యాన్స్ అక్కడకు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి.. ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ సిఎస్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సంధ్య థియేటర్ ఘటన దర్యాప్తుపై ఎన్‌హెచ్‌ఆర్‌సి అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీసులు సమర్పించిన నివేదికపై అసంతృప్తి తెలిపింది. బాధిత కుటు-ంబానికి పరిహారం రూ.5 లక్షలు ఇచ్చేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని కమిషన్ అడిగింది. షోకు పోలీసులు అనుమతి లేదని రిపోర్టులో తెలిపారని.. అనుమతి లేకుంటే నటు-డు, అభిమానులు ఎందుకు వచ్చారో తెలియట్లేదు అని పేర్కొంది. ముందే చర్యలు తీసుకుంటే తొక్కిసలాట జరిగేది కాదని తెలిపింది. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఆరు వారాల్లో మరో నివేదిక ఇవ్వాలని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా చేయాలని హైదరాబాద్ సిపికి ఆదేశాలు జారీ చేసింది.

## డీకేతో రాజగోపాల్‌రెడ్డి భేటీ



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో బస చేసిన డికెతో ఓ ప్రైవేట్ హోటల్లో.. భేటీ అయ్యారు. రాజగోపాల్ రెడ్డి, డీకే శివకుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అయితే తాజాగా రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని తెలిపారు. కాంగ్రెస్‌లో తనని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని కుండబద్దలు కొట్టారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగానికైనా రెడీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే గత కొన్నిరోజులుగా.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్, రాజగోపాల్ రెడ్డిల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే గురువారం డీకే శివకుమార్, సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు సమాచారం.

# సింగరేణి సేవాసమితి ద్వారా శిక్షణా కోర్సులు

**డిజిఎం(పర్సనల్) కేసా నారాయణరావు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(నేటి ప్రభాత సూర్య):** సింగరేణి సేవాసమితి కార్పొరేట్ ఆధ్వర్యంలోని సింగరేణి సేవా సేవా కో-ఆర్డినేటర్స్ తో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సేవా సమితి ద్వారా నిర్వహించబోయే కోర్సుల గురించి డిజిఎం(పర్సనల్) కేసా నారాయణరావు బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కార్పొరేట్ సేవా సమితి ద్వారా సింగరేణి పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ ఇచ్చే కోర్సుల వివరాలను గురించి చర్చించారు. ఆసక్తి గల నిరుద్యోగ మహిళలకు ప్రీ ప్రైమరీ టీచర్ కోచింగ్ మల్టీ మీడియా జ్యూట్ బ్యాగ్ పేపర్ క్యారీ బ్యాగ్ ఫోటో షాప్ కోర్సులను ఎంపిక చేసుకొని వాటిని నేర్చుకొనుటకు ఆసక్తి గల అభ్యర్థులను ఎంపిక చేయాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని నేర్చుకున్న వృత్తులలో నైపుణ్యత అందుపుచ్చుకొని స్వయం ఉపాది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణరావు, బి.శివ కేశవరావు, ముకుంద సత్యనారాయణ, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవ కో-ఆర్డినేటర్స్ కే.మునీల, కె.సుజాత, ఎం.హిమ బిందు, బి.దీప, అరుణ, బి.మాధవి స్వర్ణ లత, కె.మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే: తిప్పర్తి నికేష్



**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:** మండలంలో రైతులను ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తుందని బిజెపి మండల ఆధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎరువుల కోసం అన్నదాతలు అరగోస పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని, ఎరువులు సకాలంలో అందించడంలో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. కొందరు ఎరువులను బ్లాక్ మార్కెట్ చేస్తున్న, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తో దళారీలు రెచ్చిపోతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా గన్నేరువరం మండలంలో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఎరువుల కష్టాలను తీర్చడానికి కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఉన్న రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించిందని తెలిపారు. అలాగే సబ్సిడీతో అన్ని రకాల ఎరువులను కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైతులకు ఎరువులను సకాలంలో అందించడంలో విఫలమైందన్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసిన దళారులను, కొందరు వ్యాపారస్తులను చూసి చూడనట్టుగా వదిలేయడంతో రెచ్చిపోతున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎరువులను బ్లాక్ మార్కెట్లో అత్యధిక ధరలకు అమ్ముతూ రైతులను నిలువ దోపిడీ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎరువుల కొరత సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అటికం రామచంద్రం, మచ్చ బాలరాజు, పుల్లెల రాము, నందికొండ సురేందర్ రెడ్డి, కాంతల శ్రీనివాస్ రెడ్డి, స్వామి రెడ్డి, నరసింహస్వామి, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# జనహిత అన్నపూర్ణ 352 వ సారి అన్నదాన కార్యక్రమం

**కీ.శే. ఆక్కపల్లి లక్ష్మయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా అన్నదానం**



**మంచిర్యాల జిల్లా:(నేటి ప్రభాత సూర్య) :బెల్లంపల్లి:** బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 352 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా, పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని, దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ రోజు 352 వ సారి దాత మాల గురిజాల వాస్తవ్యులు కీ.శే. ఆక్కపల్లి లక్ష్మయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి ఒక పూట భోజనం అందించడం జరిగిందని, ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని, అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, కోశాధికారి కోడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు భీమిని కనకయ్య,నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం

**జిఎం(పర్సనల్) కవితా నాయుడు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(నేటి ప్రభాత సూర్య):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ పథకం సింగరేణి యాజమాన్యం అమలు చేయబోతుందని జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు అన్నారు. సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలుచేయుట వలన కార్మికులకు చేకూరే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) కవితా నాయుడు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో యాజమాన్యం ముందు పోతున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ చొరవతో సింగరేణి సంస్థ వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ సదుపాయం కలిపించబోతున్నామని ఇందులో భాగంగా కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల నాన్-మైనింగ్ కాంట్రాక్టు కార్మికులకు పైలట్ ప్రాజెక్టు కింద ఈఎస్ఐ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం ఈఎస్ఐసి అధికారులు ఈఎస్ఐ పథకం ద్వారా కాంట్రాక్టు కార్మికులకు కుటుంబ సభ్యులకు అందించే వైద్య సదుపాయాలు లభించే ప్రయోజనాలు ఈఎస్ఐ వెబ్ పోర్టల్ నందు ఏవిధముగా నమోదు చేసుకొనే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి అధికారులకు కాంట్రాక్టర్ల కు, ప్రిన్సిపల్ ఎంప్లాయర్లకు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డిజిఎం (పర్సనల్)లు కే.అజయ్ కుమార్, వై.వి.ఎల్.వరప్రసాద్, ఖమ్మం ఈఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి.సాయి కుమార్, డివై.పిఎం నరేన్ చక్రవర్తి, ఈఎస్ఐసి తెలంగాణ ఆర్ఓ జే.శ్రీహరి, ప్రిన్సిపల్ ఎంప్లాయర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# చిరంజీవి పాటల పోటీలను జయప్రదం చేయండి

**ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(నేటి ప్రభాత సూర్య):** ఈనెల 8వ తేదీన కొత్తగూడెంలో జరిగే మెగాస్టార్ చిరం జీవి పాటల పోటీలను జయప్రదం చేయాలని మెగాస్టార్ వీరాభిమాని అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బస్టాండ్ వద్ద గల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశానికి అధ్యక్షత వహించిన ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ కోట్లాదిమంది అభిమానుల ఆరాధ్య దైవం నిరంతర సేవా తత్పరుడు పద్మభూషణ్ డాక్టర్ చిరంజీవి పుట్టిన రోజు ఈనెల 22వ తేదీ సందర్భాన్ని పురస్కరిం చుకొని రెండు తెలుగు రాష్ట్రాలలో చిరంజీవి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు స్వామి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించబడే "మెగాస్టార్ పాటల పోటీల"ను జయప్రదం చేయాల న్నారు. గాయనీ గాయకుల నుండి ఆన్లైన్లో పేర్లను రిజిస్టర్ చేసి అధిష్టానానికి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలకు 20 సంవత్సరాలు పైబడిన వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. పోటీలో కేవలం చిరంజీవి చిత్రంలోని పాటలు మాత్రమే పడాలని తెలిపారు. ఒక పల్లవి ఒక చరణం ఒక నిమిషంలో ముగించి ఆడాలని చెప్పారు. ఎవరి ట్రాక్‌ను వారే తెచ్చుకోవాలని సూచించారు. కేవలం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాల కళాకారులు మాత్రమే అర్హులను తెలిపారు. ఈ పోటీలో న్యాయ నిర్ణేతలచే ఒకటి రెండు మూడు స్థానాలను పొందిన గాయని గాయకులను హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే సెమీఫైనల్స్ కు తిరిగి అక్కడ సెలెక్ట్ అయిన నాయకులను ఆగస్టు 22వ తేదీ హైదరాబాదులోనే శిల్పకళా వేదికలో జరిగే ఫైనల్స్ లో సెలెక్ట్ చేసి రంగ రంగ వైభవంగా అతిరథ మహారథుల మధ్య బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని సినీ రంగ ప్రముఖుల చేతుల మీదుగా తీసుకోబడుతున్న ఈ బహుమతులను మర్చిపోలేని జ్ఞాపకాలుగా మిగులుతాయని అన్నారు. అంతేగాక తమ తమ సామర్థ్యాలను ప్రతిభ పాటవాలను పెద్దల ముందు ఎలివేట్ చేసే అతి సువర్ణమైన అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆచార్య డాక్టర్ మద్దెల పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చిరంజీవి సేవ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి విల్సన్ బాబు, అభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సినీ నటులు తాండూర్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం

**జిఎం(పర్సనల్) కవితా నాయుడు**





సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ పథకం సింగరేణి యాజమాన్యం అమలు చేయబోతుందని జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు అన్నారు. సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలుచేయుట వలన కార్మికులకు చేకూరే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) కవితా నాయుడు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో యాజమాన్యం ముందు పోతున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ చొరవతో సింగరేణి సంస్థ వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ సదుపాయం కలిపించబోతున్నామని ఇందులో భాగంగా కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల నాన్-మైనింగ్ కాంట్రాక్టు కార్మికులకు పైలట్ ప్రాజెక్టు కింద ఈఎస్ఐ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం ఈఎస్ఐసి అధికారులు ఈఎస్ఐ పథకం ద్వారా కాంట్రాక్టు కార్మికులకు కుటుంబ సభ్యులకు అందించే వైద్య సదుపాయాలు లభించే ప్రయోజనాలు ఈఎస్ఐ వెబ్ పోర్టల్ నందు ఏవిధముగా నమోదు చేసుకొనే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి అధికారులకు కాంట్రాక్టర్లకు, ప్రిన్సిపల్ ఎంప్లాయర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డిజిఎం(పర్సనల్)లు కే.అజయ్ కుమార్, వై.వి.ఎల్.వరప్రసాద్, ఖమ్మం ఈఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి.సాయి కుమార్, డివై.పిఎం నరేన్ చక్రవర్తి, ఈఎస్ఐసి తెలంగాణ ఆర్ఓ జే.శ్రీహరి, ప్రిన్సిపల్ ఎంప్లాయర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్‌లో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**మంచిర్యాల జిల్లా (నేటి ప్రభాత సూర్య): ఆగష్టు, 6:రామకృష్ణాపూర్:** తెలంగాణ ఉద్యమాన్ని గ్రామ గల్లీ నుంచి ఢిల్లీ దాకా, ఢిల్లీ నుంచి అమెరికా వరకు వ్యాప్తి చేసి, ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ సాధన పిలుపుని అందించిన మహానీయుడు ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర చరిత్రలో చిరస్మరణీయమని చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ రాజా రమేష్ అన్నారు. బుధవారం రామకృష్ణాపూర్ పట్టణంలో తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడిన డాక్టర్ రాజా రమేష్, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు జయశంకర్ చేసిన కృషి అపారమని, ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జయశంకర్ కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా విదేశాల్లో కూడా తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించారని గుర్తుచేశారు. ఉద్యమ సమయంలో పలు విశ్వవిద్యాలయాలు, సదస్సులు, సమావేశాలలో పాల్గొని తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి తెలియజేశారని వివరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు భారీగా హాజరై జయశంకర్ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తామని సంకల్పబద్ధంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, పట్టణ ప్రజలు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**- సార్ సేవలను కొనియాడిన ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్.**



**మంచిర్యాల జిల్లా: (నేటి ప్రభాత సూర్య):ఆగష్టు, 6:బెల్లంపల్లి:** ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తోటి బోధన సిబ్బందితో కలిసి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో జయశంకర్ సార్ పోషించిన పాత్ర మరువలేనిదని, అలాంటి మహనీయుల కృషి ఫలితంగా అవతరించిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఫలాలను మన మందరం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో హోమాలు, పూజలు



**మంచిర్యాల జిల్లా.(నేటి ప్రభాత సూర్య): ఆగష్టు, 6:** దండేపల్లి మండలంలోని గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవాలయంలో పవిత్రోత్సవాల కార్యక్రమాలు బుధవారం భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు స్వామివారికి పవిత్ర రోహణము, నిత్య పూర్ణహుతి, బలిహరణము, హారతి, మంత్రపుష్పం వంటి విశేష పూజలు చేశారు. పలు ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం అంతటా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**మంచిర్యాల జిల్లా, (నేటి ప్రభాత సూర్య):ఆగష్టు 6 :** తెలంగాణ సిద్ధాంతకర్త, రాష్ట్ర సాధనలో తన జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆచార్య కె. జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం మందమర్రి పట్టణంలోని టీబీజీకేస్ యూనియన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలులు సమర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డా. రాజా రమేష్ మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో జయశంకర్ సార్ చేసిన త్యాగాలు, ఆత్మీయ కృషి ఎప్పటికీ మరువలేనివని ఆయన అన్నారు. తెలంగాణ ఆవిర్భావం కోసం ఆయన చూపిన పట్టుదల, ప్రజల్లో నింపిన చైతన్యం ప్రతి తరానికి ప్రేరణనిచ్చేలా ఉంటుందని పేర్కొన్నారు. ఈ వేడుకలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, టీబీజీకేస్ యూనియన్ ప్రతినిధులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు. జయశంకర్ సార్ అడుగుజాడల్లో నడిచి, తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు: ఎంపీడీవో కే రాధా రాణి



**యాచారం నేటి ప్రభాత సూర్య ( ఆగస్టు 06):**
యాచారం మండల పరిషత్తు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బుధవారం ఈ సందర్భంగా .. ఆమె మాట్లాడుతూ హనుమకొండ జిల్లా, ఆత్మకూరు మండలం, పెద్దాపూర్ శివారులో, అక్కంపేటలో జయశంకర్ జన్మించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు తీయంగా ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ నేత, తెలంగాణ మలిదశ ఉద్యమానికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తో కలిసి అనునిత్యం అండగా ఉంటూ, రాష్ట్ర ఏర్పాటుకు ఆయన సహకారం కడదాక పోరాడిన యోధుడు, తెలంగాణ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, యువకులకు రోగాలు రావాలని, ప్రొఫెసర్ ని గుర్తు చేసుకున్నారు. ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, సూపరింటెంట్ శైలజ, సీనియర్ అసిస్టెంట్లు కృష్ణ, మహేందర్ రెడ్డి, సెక్రెటరీ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లబండిలోనే రైతన్న చివరి క్షణాలు



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా. నేటి ప్రభాతా సూర్య, ఆగష్టు, 6:**
కౌటాల మండలం పార్డి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. జీవితమంతా పొలాలతోనే మైత్రి పెంచుకున్న రైతు కుడిమెత శంకర్ (58) బుధవారం సాయంత్రం తన పొలంలో పనులు చేస్తుండగా పిడుగు పడటంతో అక్కడికక్కడే గాయపడ్డాడు. వెంటనే తోటి రైతులు అప్రమత్తమై అతడిని ఎడ్లబండిపై గౌట్ ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. అయితే మార్గమధ్యంలోనే శంకర్ ప్రాణం విడిచాడు.పొలంలో విత్తనాల పనిలో నిమగ్నమైన శంకర్ ఆకస్మికంగా పిడుగుపాటు బారిన పడటం గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కుటుంబంలో ప్రధాన ఆదారంగా ఉన్న శంకర్ మృతి పట్ల గ్రామస్థులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రకృతి విపత్తుతో మరో అన్నదాత చనిపోవడం పట్ల స్థానికులు బాధ వ్యక్తం చేస్తూ, రైతులకు వాతావరణ హెచ్చరికలు, రక్షణ చర్యలపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలంటూ విజ్ఞప్తి చేశారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో ప్రసవిణి మృతి.. భర్త ఆవేదన




**మంచిర్యాల: జిల్లాలోని నేటి ప్రభాతా సూర్య, ఆగష్టు, 6:**
నస్పూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రసవం కోసం ఆసుపత్రికి వచ్చిన దూలం సోని (24) మంగళవారం రాత్రి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే ప్రసవం అనంతరం ఆమెకు అధిక రక్తస్రావం ప్రారంభమైంది. పరిస్థితి విషమించడంతో వెంటనే మంచిర్యాల మాతా–శిశు సంరక్షణ కేంద్రానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి దుస్థితి మరింత దిగజారడంతో ఆమె మృతిచెందింది. భార్యను కోల్పోయిన భర్త వెంకటేష్ కన్నీరుమున్నీరై మాట్లాడాడు. "ప్రసవం తర్వాత పరిస్థితి బిగుసుకున్నా వైద్యులు సమయానికి సరైన చికిత్స చేయలేదు. నిర్లక్ష్యం వహించకపోతే నా భార్య బతికే ఉండేది" అని వేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై కుటుంబసభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.
గ్రామస్తులు, బంధువులు ఆసుపత్రి నిర్వహణలో నిర్లక్ష్యంపై మండిపడి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేనవిలే, ఆరోగ్య విభాగ అధికారులు ఘటనపై నివేదిక కోరినట్లు సమాచారం.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**కొమురం భీమ్ జిల్లా. నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 6:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి అహర్నిశలు కృషి చేసిన మహానీయుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాగజ్నగర్ డీఎస్పీ రామానుజం ముఖ్య అతిథిగా హాజరై, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, జయశంకర్ గారు తన ఆలోచనలు, రచనలు, ఉద్యమాల ద్వారా తెలంగాణ సాధనలో అమోఘమైన పాత్ర పోషించారని, ఆయన సిద్ధాంతాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి పెద్దపీట: బోసుపల్లి ప్రతాప్



**యాచారం నేటి ప్రభాత సూర్య (ఆగస్టు 06):**
మోడీ సంక్షేమ పథకాలు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని బిజెపి సీనియర్ నాయకులు బోసు పల్లి ప్రతాప్ అన్నారు. బుధవారం అనంతరం మండల పరిధిలో నజ్దిక్ సింగారంలో బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపుమేరకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న మహా సంపర్క్ అభియాన్ మూడవరోజు కొనసాగుతున్న సందర్భంగా.. బిజెపి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించింది. బిజెపికి తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. దేశ అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. ఉజ్వాల యోజన, రైతుల కోసం పీఎం కి సాన్, మహిళల కోసం సుకన్య అభివృద్ధి, నిరుద్యోగ యువత కోసం స్టార్ట్ ప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి పథకాలను అమలు చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత , ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఎదవ చేశారు. మద్యం పాలసీ, విద్యుత్ సరఫరా, ఉద్యోగ భద్రత విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మాధవచారి, వన్నవాడ శివారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్, బీజేవైఎం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ రవీందర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు తాంద్ర రవీందర్, కొండ మధుకర్ రెడ్డి, నాగని యాదయ్య, మాజీ సర్పంచ్ నీకంటూ విజయ్ కుమార్, దేవరకొండ ఈశ్వర్, శాంతి కుమార్, నాగరాజు, సందీప్, సాయి, జగదీష్, సాయి రెడ్డి, శ్రీను, ప్రకాష్, నందు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ నగర్ గ్రామంలో బూత్ కమిటీ ఏర్పాటు



**షాబాద్: నేటి ప్రభాత సూర్య ఆగస్టు 6(చేర్లగూడెం సురేందర్) మండల రిపోర్టర్**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సర్దార్ నగర్ గ్రామంలో బీజేపీ పార్టీ బూత్ స్థాయిలో పార్టీ శక్తిని పెంచుకునే దిశగా కీలక చర్యలు చేపట్టింది 213 వ పోలింగ్ బూత్ కు 21 మందితో కూడిన పూర్తిస్థాయి బూత్ కమిటీని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి %వీ%. రాజు మరియు నరేష్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి మాజీ ఎమ్మెల్యే అసెంబ్లీ ఇంచార్జ్ కె. ఎస్ రత్నం గారు ముఖ్య అతిథిగా హాజరైనారుగారు.
"ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, %ఖూ% రత్నం గారు మాట్లాడుతూ," బూత్ కమిటీ అనేది కేవలం ఒక కమిటీ కాదు, అది మన పార్టీకి పునాది. ప్రతి కార్యకర్త కమిటీలో సభ్యుడిగా నిబద్ధతతో పనిచేయాలి. మన ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి. ప్రతి ఓటరుతో మనకు వ్యక్తిగత సంబంధం ఉండాలి. ప్రతి ఇంటికి వెళ్లి మాట్లాడాలి. వారి సమస్యలను తెలుసుకోవాలి. రాబోయే ఎన్నికల్లో మన పార్టీ విజయంలో బూత్ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయి. మనందరం కలిసికట్టుగా, సమష్టిగా కృషి చేసి పార్టీ బలోపేతానికి తోడ్పడాలి. రాబోయే రోజుల్లో సర్దార్ నగర్ గ్రామంలో మన పార్టీ జెండా రెపరెపలాడాలి," అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సభలో మహిళలకు, యువతకు ,సీనియర్ కార్యకర్తలకు, ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల ఎన్నికల ఇంచార్జి ప్రభాకర్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రెడ్డి , రాష్ట్ర స్వచ్ఛ భారత్ సెల్ కన్వీనర్ రాము ,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి శ్రీ మహేం దర్ , బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీ హరీష్ , బీజేవైఎం మండల ప్రెసిడెంట్ శ్రీ మహేష్ , బీజేవైఎం కార్యవర్గ సభ్యులు విష్ణు, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నవీన్ , బీజేపీ మండల ఉపాధ్యక్షులు శ్రీ శేఖర్ , బీజేపీ మండల కోశాధికారి శ్రీ నారాయణ , బీజేపీ మండల కార్యవర్గ సభ్యులు శ్రీ శివకృష్ణ గారు, జవాజి కృష్ణ, చిన్నయ్య,యాదయ్య, సందీప్, పవన్, చందు, వెంకటేష్, శివ, సురేష్, మహేష్,శ్రీకాంత్, సురేందర్ సీనియర్ నాయకులు, మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడు జయశంకర్ సార్



### కేశంపేటలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు: ఎన్నం శ్రీధర్ రెడ్డి

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 6):**
కేశంపేటమండల కేంద్రంలో ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్నం శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... "తెలంగాణ రాష్ట్ర సాధనకు బీజం వేసిన గొప్ప ఉద్యమ కారుడు జయశంకర్ సార్. తెలంగాణకు నీళ్లు, నియామకాల పరంగా న్యాయం జరగాలన్నది ఆయన జీవన లక్ష్యం. బడుగు, బలహీన వర్గాల సాధికారత కోసం ఆయన చేసిన త్యాగాలు తర తరానికి మార్గదర్శకం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీసి కరుణాకర్ రెడ్డి, దైద పర్వతాల, ఎన్నం శ్రీకాంత్ రెడ్డి, కోడిపర్తి శ్రీకాంత్ రెడ్డి, యారం భాస్కర్ రెడ్డి, భాస్కర్ నాయక్, సంతాపూర్ రాజు, చందు నాయక్, ఎడమ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నేటి తెలంగాణ అభివృద్ధికి బీజం వేసిన ఆచార్య జయశంకర్ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు.

## జయశంకర్ సార్ ఆశయాలు కొనసాగిద్దాం

**మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్**

**నీళ్లు నిధులు నియామకాలపై తెలంగాణకు దారి చూపిన నాయకుడు జయశంకర్ సార్:భారాస మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి**

**తెలంగాణ రాష్ట్ర స్వప్నికుడు, సిద్ధాంతకర్త సేవలు మరువలేనివి: మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు**





**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 6):**
ఆచార్య జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని విగ్రహానికి పూలమాలలు వేసి, జోహార్.. జోహార్.. జయశంకర్ సార్ అంటూ నినాదాలు చేస్తూ.. బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర స్వప్నికుడు, సిద్ధాంతకర్త జయశంకర్ సార్ చూపిన మార్గంలో అందరం కలిసి, వారు కలలుగన్న ఆశయాలను నెరవేర్చుకుందామని ఈ సందర్భంగా కొనియాడారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు.
జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారి యోగ క్షేమాలు తెలుసుకున్న నాయకులు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తలసాని వెంకటరెడ్డి, కామ్లెకార్ నవీన్ కుమార్, శ్రీశైలం గౌడ్, మల్లేష్ యాదవ్,జమాల్ ఖాన్,కృష్ణయ్య, యాదగిరి రావు, కృష్ణ, సాజిద్, బైకని వెంకటయ్య, ధనరాజ్ రెడ్డి, బైకానియాదయ్య,ఆల్వాల్ రాజు,దశరథ,జావేద్, చుక్క శ్రీను, రామకృష్ణ, రాము, భాస్కర్, రామకృష్ణ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో ఆటో టైర్ల చోరీ



**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 6:**
తాండూర్ మండలంలోని అచ్చులాపూర్ గ్రామంలో ఆటో టైర్ల చోరీ ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుడు వేముల రాకేష్ తెలిపిన వివరాల ప్రకారం, ప్రతిరోజు మాదిరిగానే సోమవారం రాత్రి కూడా తన ఇంటి ముందు, ప్రధాన రహదారి పక్కన ఆటోను నిలిపి ఉంచాడు. అయితే ఉదయం గమనించగా, గుర్తుతెలియని దుండగులు ఆటోకు అమర్చిన మూడు టైర్లను ఎత్తుకెళ్లినట్టు తెలిసింది. ఈ సంఘటనతో ఆగ్రహం వ్యక్తం చేసిన రాకేష్, మంగళవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గ్రామంలో తరచుగా చిన్నచిన్న దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ సంఘటన భయాందోళనలకు గురిచేస్తోందని స్థానికులు పేర్కొన్నారు.

## మందమర్రి మున్సిపాలిటీలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 6:మందమర్రి:**
తెలంగాణ రాష్ట్ర సాధనలో తన జీవితం అర్పించిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతిని ఈరోజు మందమర్రి మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ తుంగపిండి రాజలింగు, మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ గారి తెలంగాణ రాష్ట్ర సాధనలో చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆలోచనలు, పోరాటం కొత్త తరాలకు ప్రేరణనిచ్చేలా ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు కోలు గురి విజయకుమార్ సహా పలువురు పాల్గొన్నారు.

## వైకుంఠ రథం నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు




**మందమర్రి:నేటి ప్రభాతా సూర్య. ఆగష్టు 6:**
మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో వైకుంఠ రథం సదుపాయం అందుబాటులో లేక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తెలిపారు. గత కొన్ని నెలలుగా వైకుంఠ రథం ముందుకు కదలనంటుండడంతో తుది యాత్రలకు అంతరాయం ఏర్పడుతోందన్నారు. అలాగే, మృతదేహాలను భద్రపరచడానికి ఉపయోగించే ఫ్రీజర్లు కూడా పనిచేయకపోవడంతో మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ వాసుల సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని వైకుంఠ రథం, ఫ్రీజర్ సదుపాయాలను మళ్లీ ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## తల్లి పాలే శిశువు జీవన ఆధారం

- కాకనూర్ ఏ డబ్ల్యు సి ఎస్ లో అవగాహన కార్యక్రమం
- 1000 రోజుల మాధుర్యంలో తల్లిపాలే కీలకం
- తల్లుల ఉత్సాహంగా పాల్గొనటం అభినందనీయం



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 6) :**
తల్లిపాలు శిశువుకి జీవనాధారం అని ఐ సీ డీ ఎస్ అధికారి దివ్య సింగ్ అన్నారు. కేశంపేట మండల పరిధిలో కాకునూరు గ్రామంలో తల్లి పాలు వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు లో పాల్గొన్న మాధవి మంజుల ఆశ వర్కర్లు తల్లులు సంతోష పుష్పలత పాల్గొనడంతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది అని అన్నారు.

TGTEL/25/A0784
నేటి ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.prabhatasurya.com

# జయశంకర్ కలల తెలంగాణకు కాంగ్రెస్ నిజమైన వారసులు

**రఘునాయక్, బాబార్ అలీ ఖాన్**

**షాద్‌నగర్‌లో ఘనంగా జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 6):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించబడింది. మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న జయశంకర్ విగ్రహానికి పుష్పాంజలులు సమర్పిస్తూ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘునాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్, మాట్లాడుతూ... "తెలంగాణ కోసం తన జీవితం అంకితం చేసిన మహానేత జయశంకర్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ అంకితభావంతో ముందుకెళ్తోంది. ఆయన చూపిన మార్గం లోనే మేము సాగుతున్నాం. ఆయన నిజమైన వారసత్వాన్ని పాటించేది కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వమై ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పాలన లభిస్తోందని, జయశంకర్ కలల తెలంగాణ సాధన దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని వేలాది ఉద్యోగాల భర్తీ, విద్యా ఆరోగ్య రంగాల్లో కీలక చర్యలు, ప్రజా పాలనకు శ్రీకారం చుట్టడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతుల మీదుగా జరుగుతుండటం శుభసూత్రంగా భావించాల్సిందని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రఘు నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, డైరెక్టర్ కరుణాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కే. చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, నక్క బాలరాజ్, నర్సింహులు, తిరుమల సత్యం, ఆర్టీసీ నర్సింలు, శ్యామ్, అశోక్, టీఎన్జీవో నాయకుడు శ్రీనివాస్, పాల్గొన్నారు.

# జయశంకర్ విగ్రహావిష్కరణకు సన్నాహాలు పూర్తి





**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాతా సూర్య, ఆగష్టు, 6:** మందమర్రి పట్టణంలో గురువారం ఉదయం 10 గంటలకు తెలంగాణ సిద్ధాంతకర్త, రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమానికి ప్రాణం పోసిన మహానుభావుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ హాజరుకానున్నారు.
మందమర్రి బిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం కోసం పట్టణంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రొఫెసర్ జయశంకర్ గారి కృషి, త్యాగాలను గుర్తు చేసుకోవడం కోసం ఈ విగ్రహావిష్కరణను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, టీబీజీకే స్. యూనియన్ ప్రతినిధులు, వార్డు అధ్యక్షులు, యువజన నాయకులు, విద్యార్థి సంఘాలు, సోషల్ మీడియా టీమ్, అలాగే పట్టణంలోని అన్ని పార్టీల నాయకులు, ఆల్ ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు, కుల సంఘాల నేతలు, వ్యాపారస్తుల సంఘాలు, ఆటో యూనియన్ సభ్యులు, ఇతర సామాజిక సంస్థలు, ప్రజలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పట్టణ కమిటీ పిలుపునిచ్చింది.
పట్టణంలో ఇప్పటికే ఈ వేడుకల కోసం పండుగ వాతావరణం నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తెలంగాణ ఆవిర్భావానికి పునాదులు వేసిన జయశంకర్ గారికి ఘన నివాళులు అర్పించేందుకు సిద్ధమవుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..**



**మంచిర్యాల జిల్లా,నేటి ప్రభాత సూర్య ఆగష్టు, 6:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ (డిస్ట్రిక్ట్ కలెక్టర్ కుమార్ దీపక్) ఆదేశించారు. బుధవారం మండలంలోని చందారం, దౌడేపల్లి, వెంకట్రావుపేట, కొత్తూరు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహిస్తున్న నర్సరీలు, మొక్కలు నాటే పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. వివిధ శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో కృషిచేసి మొక్కలు నాటి సంరక్షించేందుకు తీసుకోవాలని తెలిపారు. చర్యలు నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, 4 దశలలో బిల్లులు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దశలవారీగా పనుల పురోగతి ఫోటోలను పోర్టల్ లో నవీకరించలని సూచించారు. చందారం, దౌడేపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించి, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
దౌడేపల్లి పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలను స్వయంగా బోధించి ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. వెంకట్రావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు,రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ, ఎ. పి. ఓ. వేణుగోపాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల వద్దకే బ్రహ్మంగారి అన్న ప్రసాదం



**నేటి ప్రభాత సూర్య**

కాలజ్ఞాన సృష్టి కర్త శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానంలో భక్తుల వద్దకే అన్న ప్రసాదం ఏ ర్పాటు చేసినట్లు మఠం పిట్ పర్సన్ శంకర్ బా లాజి తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మా ట్లాడుతూ బ్రహ్మంగారి దేవస్థానం లో జరుగు నిత్య అన్నదాన కార్యక్రమం భక్తులకు అనుకూలంగా మార్చినట్లు ఆయన తెలిపారు. గతంలో భక్తులు వెళ్లి అన్నదానం స్వీకరించేవారని కానీ బుధవారం జరిగిన శ్రీ మాతా గోవింద మాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కళ్యాణం సందర్భముగా నిత్య అన్నదాన కార్యక్రమం లో మా ర్పులు చేశామని అన్నారు. వైకుంఠ దేవుడు శ్రీ వేం కటేశ్వర స్వాముల వారి తిరుమల తిరుపతి దేవ స్థానంలో మాదిరిగానే భక్తుల వద్దకే వెళ్లి అన్నదాన కార్యక్రమం జరుపుతున్నామని తెలిపారు.

# ఎర్ర చందనం దుంగలతో పాటు వాహనం స్వాధీనం




**నేటి ప్రభాత సూర్య**

శేషాచల అడవుల నుండి అక్రమంగా ఎర్రచం దనం దుంగలను నరికి రవాణా చేస్తున్న వారిపై దాడి చేసి 10 ఎర్రచందనం దుంగల తో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సానిపాయి రేంజర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం అన్నమయ్య జిల్లా డీఎఫ్ఓ మదనపల్లి సబ్ డి ఎఫ్ ఓ అధికారుల ఆదేశాల మేరకు సాని పాయి రేంజ్ పరిధిలోని రాయవరం సెక్షన్ సుం డుపల్లి బీట్‌లోని సద్దికూళ్ల వంక చెక్పోస్ట్ దగ్గర నాకాబందీ నిర్వహిస్తుండగా ఉదయం ఏడు గంట లకు ఒక కారు వేగంగా వచ్చి భారీ కేడు వేసిన విషయం పసిగట్టి డ్రైవర్ సుండుపల్లి మార్గంలో వెళ్ళగా ఫారెస్ట్ అధికారులు వెంబడించడంతో ఇద్దరు స్మగ్లర్లు కారును ఆపి పరారయ్యారని వాహ నాన్ని తనిఖీ చేయగా ఏపీ 05 బి కే హుండాయ్ కారులో 10 ఎర్రచందనం దుంగలు ఉన్నాయని వాటి బరువు 326 కేజీలు ఉన్నాయని వాటి విలువ ఆరు లక్షల రూపాయలు ఉంటుందని వారు తెలియజేశారు. పట్టుబడిన దుంగలు కారును సానిపాయి రేంజ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో రాయవరం డిఆర్ఓ రమేష్ బాబు, సుండుపల్లి ఎఫ్బి వో స్వాతి, వానరాచపల్లి ఎఫ్బి ఓ గౌస్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్‌లో సిసి రోడ్డు పనులకు పూజా కార్యక్రమం



**- పూజ కార్యక్రమాలు నిర్వహించిన గౌరవ సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, గౌరవజూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి**

**- అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు**

**- ధన్యవాదాలు తెలియజేసిన షాద్ నగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (ఆగస్టు 6):** షాద్ నగర్ కోర్ట్ కాంప్లెక్స్ లో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులతో కోర్టు కాంప్లెక్స్ మరింత శోభాయమానంగా మారనుంది. షాద్ నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు కాంప్లెక్స్ లో సిసి రోడ్డు నిర్మాణం కొరకై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను సంప్రదించగా న్యాయవాదుల కోరికపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటనే స్పందించి తక్కువ కాలంలో మున్సిపల్ నిధులు కేటాయింప చేయించి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేందుకు ప్రోత్సాహం అందించారు. మున్సిపల్ నిధులు కేటాయించడంతో బుధవారం కోర్టు కాంప్లెక్స్ లో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనుల పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, మరియు గౌరవ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, హాజరయ్యి పూజా కార్యక్రమాలు నిర్వహించి నారీ కేలాలు సమర్పించి సిసి రోడ్డు పనులను ప్రారంభింపజేశారు. నిర్మాణ పనులు ప్రారంభం కావడానికి పూర్తి సహకారం అందించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణు గోపాలరావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డిలతో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు సంతోషం వ్యక్తపరుస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కోర్టు కాంప్లెక్స్‌లో బహుళ అంతస్తు నిర్మాణం కొరకై 8 కోట్ల రూపాయల అనుమతులకు కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన ప్రోత్సాహాన్ని అందిస్తున్నందుకు కూడా న్యాయవాదులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నూతన కార్యక్రమాలతో కోర్టు కాంప్లెక్స్ నూతన శోభను సంతరించుకొని ఉంది. కక్షిదారులకు అనుగుణంగా కోర్టు కాంప్లెక్స్ సౌకర్యాలు ఉండడంతో అటు కోర్టు సిబ్బంది, ఇటు కక్షిదారులు, మరొకవైపు న్యాయవాదులు సమిష్టిగా హర్షం వ్యక్తం చేశారు.

# ఇళ్ల పట్టాల సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ




**నేటి ప్రభాత సూర్య**

కడప నగరంలోని 26వ డివిజన్ పరిధిలోని మాసాపేట ప్రజల ఇళ్ల పట్టాల సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సంవ త్సరాలుగా ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్న మాసాపేట ప్రజల సమస్యకు ఈసమావేశం ద్వారా శాశ్వత పరిష్కారం చూపించారు. ఈ సం దర్భం గా మాసాపేట ప్రజలతో సమావేశమైన ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి , టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి , వారికి కూటమి ప్రభు త్వం జారీ చేసిన జీవో ద్వారా త్వరలోనే ఇళ్ల పట్టాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. మాసాపేట సచివాలయం సమీపంలో జరిగిన ఈ సమావేశానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. ముఖ్యంగా కడప 26వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ చావలముడి శంకర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ, ఎన్నారై టీడీపీ కువైట్ ఉపాధ్యక్షులు షేక్ రహమతుల్లా, తెలుగు మహిళా కడప పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు మౌనిక, టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్య క్షులు అనిల్, ఎస్సీ సెల్ నగర కార్యదర్శి ఆనంద్, 157 బూత్ ఇన్‌ఛార్జ్ ప్రాణావతి, అలాగే 26వ డివిజన్ నాయకులు జనార్ధన్, వినయ్, బక్క చిన్న, వడ్లపల్లి రాజా, ప్రతాప్, నారాయణ పాల్గొన్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

క్రీడారంగం

# శుభమన్ గిల్‌కు ఐసీసీ అరుదైన గౌరవం



టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచిన గిల్, ఇప్పుడు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. ఇది అతనికి నాలుగోసారి ఈ అవార్డు గెలుచుకునే అవకాశం వచ్చింది. జూలై 2025కు గాను ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ముగ్గురు ఆటగాళ్లు నామినేట్ అయ్యారు. ఈ జాబితాలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తో పాటు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ ఉన్నారు.జూలై నెలలో శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌లలో 94.50 సగటుతో ఏకంగా 567 పరుగులు చేశాడు. ఇందులో బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేశాడు. అంతేకాకుండా, నాలుగో టెస్టులో 103 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రా చేయడంలో కీలక పాత్ర పోషించాడు. గిల్ ఇప్పటికే మూడు సార్లు (జనవరి 2023, సెప్టెంబర్ 2023, ఫిబ్రవరి 2025) ఈ అవార్డును గెలుచుకున్నాడు. ఇప్పుడు నాలుగోసారి ఈ అవార్డును అందుకోవాలని ఆశిస్తున్నాడు. సౌతాఫ్రికాకు చెందిన ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ కూడా ఈ జాబితాలో ఉన్నాడు.



## డీఎస్పీగా సిరాజ్ జీతం ఎంతంటే?

భారత క్రికెట్ జట్టు ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ సిరీస్‌ను డ్రా చేసుకుంది. భారత జట్టును ఓటమి అంచునుంచి విజయాలకు చేర్చిన కీలక ఆటగాళ్లలో హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ సిరాజ్ ఒకడు. ఈ ఫాస్ట్ బౌలర్ సిరీస్ ఆసాంతం అద్భుతంగా రాణించాడు. 23 వికెట్లతో సిరీస్‌లో రెండు జట్ల నుంచి లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ముఖ్యంగా ఇండియా చివరి మ్యాచ్ రెండో ఇన్నింగ్స్ సిరాజ్ 5 వికెట్ల ప్రదర్శనతో ఇంగ్లాండ్‌ను ఓడించగలిగింది. ఇంగ్లాండ్‌పై సిరీస్ ఓటమిని తప్పించుకుని సగర్వంగా డ్రా చేసుకున్న తరువాత ఎటు చూసినా మహ్మద్ సిరాజ్ ట్రెండింగ్‌లో ఉన్నాడు. సిరాజ్ లైఫ్ స్టైల్, శాలరీ, అతడి గత ప్రదర్శనలకు సంబంధించిన రికార్డులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం మహ్మద్ సిరాజ్ టీమిండియాకు చేస్తున్న సేవలు గుర్తించి అతనికి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పోస్ట్ ఇచ్చింది. బీసీఐ, ఐపీఎల్ ద్వారా సిరాజ్‌కు కోట్ల రూపాయల ప్యాకేజీ వస్తుందని అందరికీ తెలిసిందే. అయితే డీఎస్పీ ఉద్యోగం ద్వారా సిరాజ్ ఎంత జీతం తీసుకుంటున్నాడు. త్వరలో 8వ వేతన సంఘం అమలు చేస్తే, అతని జీతం ఎంత పెరుగుతుంది అని ట్రెండింగ్ అవుతోంది. తెలంగాణలో డీఎస్పీగా నెలకు 58,850 నుంచి 1,37,050 వరకు జీతం లభిస్తుంది. మహ్మద్ సిరాజ్‌కు సైతం అదే రీతిలో వేతనం అందుతుంది. దీంతో పాటు అతనికి ఇంటి అద్దె అలవెన్స్, మెడికల్, ట్రావెల్, ఇతర అల వెన్సులు కూడా లభిస్తాయి. ఈ జీతం 7వ వేతన సంఘం కింద అందుకుంటున్నాడు సిరాజ్. దీనిలో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57గా నిర్ణయించారు. త్వరలో దేశంలో 8వ వేతన సంఘం అమలు చేస్తే, ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ దాదాపు 2.57కి పెరగవచ్చు. దీనివల్ల సిరాజ్ వంటి డీఎస్పీ అధికారుల జీతంలో భారీగా పెరుగుదల ఉంటుంది. అప్పుడు సిరాజ్ కనీస జీతం 80,000 రూపాయల కంటే ఎక్కువ కావచ్చు. గరిష్ట వేతనం 1.85 లక్షలకు చేరుకుం టుందని సమాచారం. హైదరాబాద్ వీధుల నుంచి అంతర్జా తీయ స్థాయికి ఎదిగాడు మహ్మద్ సిరాజ్. నేడు భారత జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న మహ్మద్ సిరాజ్ ప్రయాణం ఒక సినిమా కథ కంటే తక్కువ కాదని అతడ్ని దగ్గర్నుంచి చూసిన వారు చెబుతారు.

## టీమిండియాలో ఊహించని మార్పులు

### జట్టు సారథ్య బాధ్యతలపై ఉత్కంఠ

ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ డ్రా అయిన తర్వాత టీమిండియా నెక్ట్స్ టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం భారత జట్టులో ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయి? ఏయే ఆటగాళ్లకు అవకాశం లభిస్తుంది? సూర్యకుమార్ యాదవ్, బుమ్రా వంటి సీనియర్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉందనే వార్తలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఆసియా కప్ 2025 కోసం టీమిండియా సన్నద్ధమవుతోంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ నెలలో యూఏఈలో జరగనుంది. భారత్ గ్రూప్ లో పాకిస్థాన్, యూఏఈ, ఒమాన్‌తో కలిసి ఉంది. ఈ టోర్నమెంట్ కోసం భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఆసియా కప్‌లో ఆడే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. అతనితో పాటు ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు కూడా విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. వీరిద్దరూ టీ20 వరల్డ్ కప్ కోసం సన్నద్ధం కావాల్సి ఉండటంతో, సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకోవచ్చు. సూర్యకుమార్ యాదవ్ గైర్హాజరీలో, జట్టు సారథ్య బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో యువ ఆటగాళ్లైన శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఆసియా కప్ జట్టులో తమ స్థానాలను పదిలం చేసుకునే అవకాశం ఉంది. స్థిరంగా రాణిస్తున్న శ్రేయాస్ అయ్యర్ కూడా జట్టులో చోటు దక్కించుకోవచ్చు. కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో యువ బ్యాట్స్‌మెన్లు సంజు శాంసన్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్, రింకూ సింగ్లకు కూడా చోటు లభించవచ్చు. ఆల్ రౌండర్ల విషయంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్లకు బాధ్యతలు అప్పగించవచ్చు. పేస్ బౌలింగ్‌లో అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ వంటి యువ పేసర్లు ఉండవచ్చు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలకు అవకాశం ఉంది. వరుణ్ చక్రవర్తి టీ20ల్లో తిరిగి వచ్చిన తర్వాత అద్భుతంగా రాణించాడు.



# చీరకట్టులో కవ్విస్తున్న నిత్యశ్రీ



కంచరపాలెం సినిమాలో చూపించిన సంఘటనల్లో ఒక్కటైనా మన జీవితంలోనూ ఎదురై ఉంటుంది. ఇక కంచరపాలెం సినిమాలోని ప్రతి క్యారెక్టర్ ప్రేక్షకులకు బాగా దగ్గరయింది. అలాగే ఈ సినిమాలో నటించిన చైల్డ్ ఆర్టిస్ట్‌లు గుర్తున్నారా..? చక్కటి నటనతో ఆకట్టుకున్నారు అందరూ. పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నది కూడా తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. తన క్యూట్ క్యూట్ నటనతో ముద్దు ముద్దు మాటలతో ఆకట్టుకుంది ఆ చిన్నది. పై ఫొటోలకనిపిస్తున్న చిన్నారి పేరు నిత్యా శ్రీ.. కంచెరపాలెం సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నిత్యా. ఈ సినిమా తర్వాత పలు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది నిత్యా. మొన్నమధ్య ధనుష్ నటించిన సార్ సినిమాలో కనిపించింది. ఈ చిన్నారి ఇప్పుడు ఎలా ఉందో తెలుసా..? ఈ అమ్మడు చాలా అందంగా మారింది. హీరోయిన్స్ కు ఏమాత్రం తీసిపోని అందంతో ఆకట్టుకుంటుంది నిత్యా. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు. రీల్స్ చేస్తూ ఆకట్టుకుంటుంది. పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటిస్తుంది ఈ చిన్నారి. అలాగే క్రేజీ ఫొటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇటీవలే ఓ సినిమాలో హీరోయిన్ గా ఎంపికైందని తెలుస్తుంది. తాజాగా ఈ చిన్నదాని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫొటోల పై మీరూ ఓ లుక్కేయండి. తాజాగా నిత్యా చీరకట్టులో కొన్ని ఫొటోలు వదిలింది. ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. చీరకట్టులో వయ్యారాలు ఒలకబోస్తూ క్యూట్ పోజులు ఇచ్చింది. ఈ ఫొటోల పై కుర్రకారు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

సినిమా

# రకుల్.. ఎక్కడ?

### వరుస ఫ్లాప్స్‌తో కనిపించకుండా పోయిన హీరోయిన్

ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా రాణించిన అందాల భామ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడి గురించి తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.. తన అందంతో, నటనతో తెలుగు ప్రజలను కట్టిపడేసింది ఈ చిన్నది. 18 ఏళ్ల వయసులో కాలేజీలో చదువుతున్నప్పుడే మోడలింగ్‌లో కెరీర్ ప్రారంభించి 2009లో కన్నడ చిత్రం 'గిల్లి'తో తన హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. ఆ తరువాత 2011 కెరటంలో సిద్ధార్థ్ రాజ్‌కుమార్ సరసన నటించింది, ఇది తెలుగు మరియు తమిళ భాషలలో విడుదలైంది. ఆ తరువాత తెలుగులో వెంకటాద్రిఎక్స్‌ప్రెస్ సినిమాతో భారీ పాపులారిటీ అందుకున్న రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత చాలామంది స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. ఇదిలా ఉండగా ఇటీవలే తాను ప్రేమించిన ప్రముఖ బాలీవుడ్ నటుడు నిర్మాత అయిన జాకీ భగ్నానీ నీ ప్రేమించి మరీ వివాహం చేసుకుంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ వలకబోస్తూ అందాల ఆరబోతతో యువతకు చెమటలు పట్టించే ప్రయత్నం చేస్తోంది. కానీ తెలుగులో సినిమాలు తగ్గించింది ఈ వయ్యారి భామ. తెలుగులో రకుల్ నటించిన లాస్ట్ ఎనిమిది సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. దాంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. దాంతో ఈ చిన్నది సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. అలాగే హిందీలోనూ సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. ఇప్పుడు ఈ బ్యూటీ సినిమాల పరంగా సైలెంట్ అయ్యింది.



Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.